క్లుప్తంగా

ఎమ్మెల్యేను కలిసిన హౌసింగ్ ఈఈ



ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డిని సన్మానిస్తున్న హౌసింగ్ ఈఈ దాశరథి శర్మ

మార్కాపురం: మార్కాపురం గృహ నిర్మాణ శాఖ ఈఈ దాశరథి శర్మ శుక్రవారం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డిని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ మాట్లాడుతూ గృహాల నిర్మాణానికి ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని కొనసాగిస్తూ లబ్ధిదారులు త్వరగా ఇళ్లు కట్టుకునేలా కృషి చేయాలని సూచించారు. ఈఈ వెంట డీఈ పవన్‌కుమార్ ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో పడిపూజ మహోత్సవం

గిద్దలూరు రూరల్: వైఎస్సార్ సీపీ నాయకుడు కామూరి రమణారెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని మార్కెట్ యార్డు ఆవరణలో శుక్రవారం అయ్యప్ప స్వాములకు పడిపూజ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. భక్తులు ఈ పూజా కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయ్యప్పస్వామి మాలాధార భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని 18 మెట్ల పూజను భక్తి పారవశ్యంతో చేశారు. కొమరోలు ఎంపీపీ కామూరి అమూల్య, వైఎస్సార్ సీపీ నాయకులు శ్రీనివాసరెడ్డి, రమణారెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ ఖాజీని వెంటనే తొలగించాలి

గిద్దలూరు రూరల్: ప్రభుత్వ ఖాజీ నాయబ్‌రసూల్‌ను వెంటనే తొలగించాలని కోరుతూ పట్టణంలోని ముస్లిం పెద్దలు సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఖాజీ ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తూ డబ్బులు వసూలు చేస్తున్నాడని, అతడిపై చట్ట పరమైన చర్యలు తీసుకుని తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలోని తహసీల్దార్ డి.సీతారామయ్యకు వినతి పత్రాన్ని అందజేశారు. ముస్లిం పెద్దలు గుడిసె బాషా, మౌలాలీ, లతీఫ్‌ఖాన్, సుభానీ పాల్గొన్నారు.

రేపు సాయి మందిరంలో కార్తీక వనభోజనాలు

మార్కాపురం: మార్కాపురం పట్టణంలోని విద్యానగర్‌లో ఉన్న జ్ఞానసాయి మందిరంలో కార్తీక మాసం సందర్భంగా ఈనెల 10వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు కార్తీక వనభోజనాలు ఏర్పాటు చేసినట్లు మందిర అధ్యక్ష కార్యదర్శులు రజనీకుమార్, వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి సాయి సత్య వ్రతాలు ప్రారంభమవుతాయని, భక్తులు హాజరు కావాలని కోరారు.

అంతర్గత రోడ్లకు మరమ్మతులు

దొనకొండ: స్థానిక 1వ వార్డు ఉమ్మర్ వలి వీధిలో తుఫాన్ ప్రభావంతో అంతర్గత రోడ్డులో నీళ్లు నిల్వ ఉన్నాయి. ఆ వీధిలోని వారి కోరిక మేరకు ప్రభు చారిటబుల్ డెవలప్‌మెంట్ సొసైటీ అంతర్గత రోడ్డుకు మరమ్మతులు చేపట్టింది. మట్టి తోలించి రోడ్డును శుభ్రం చేసింది. నిర్వాహకులు ఆదిమూలపు ప్రభుదాసుకు వీధి వాసులు కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా కార్తీక ఏకాదశి పూజలు

మార్కాపురం టౌన్: కార్తీక మాసాన్ని పురస్కరించుకుని జగదాంబ సమేత మార్కండేశ్వరస్వామి ఆలయంలో కార్తీక ఏకాదశి సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అలంకరణలు, పూజలు అర్చకులు వరుణ్‌తేజ నిర్వహించారు. భక్తులు ఆలయంలో కార్తీక దీపాలు వెలిగించి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ఈఓ చెన్నకేశవరెడ్డి, ఆలయ చైర్మన్ కేశవరావు, ధర్మకర్తలు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

పంచాయతీ కార్యదర్శులకు అవగాహన

మార్కాపురం రూరల్: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం గ్రేడ్ 1 నుంచి 6 వరకు పంచాయతీ కార్యదర్శులకు సాధారణ పరిపాలనా విధానంపై ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు.

'ఆడుదాం ఆంధ్రా' కిట్ల పంపిణీ



యర్రగొండపాలెం: క్రీడా కిట్లను పంపిణీ చేస్తున్న నాయకులు



పుల్లలచెరువు: కిట్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ వెంకటయ్య

పుల్లలచెరువు: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో మండలంలోని అన్ని సచివాలయాలకు ఆడుదాం ఆంధ్రా కిట్లను ఎంపీపీ కందుల వెంకటయ్య పంపిణీ చేశారు. అనంతరం ఎంపీపీ వెంకటయ్య, మండల పార్టీ అధ్యక్షుడు బీవీ సుబ్బారెడ్డిలు మాట్లాడుతూ క్రీడా సంస్కృతిని విస్తృతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోందని, ఈ నెల 15వ తేదీ నుంచి జరిగే పోటీల్లో 15 సంవత్సరాలు నిండిన వారందరు క్రీడల్లో పాల్గొని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎదగాలని కోరారు. ఎంపీడీవో మరియదాసు, ఈవోఆర్డీ శరత్‌బాబు, కార్యదర్శి బాలునాయక్, వివిధ గ్రామ సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

యర్రగొండపాలెం: రాష్ట్రాన్ని ఆటల ప్రదేశంగా తీర్చిదిద్దాలన్న ప్రధాన ఉద్దేశంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని చేపట్టారని, ఈ కార్యక్రమం గ్రామీణ ప్రాంతాల్లోని యువతకు మంచి అవకాశమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఒంగోలు మూర్తిరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో క్రీడా కిట్లను సర్పంచ్ ఆర్.అరుణాబాయి పంపిణీ చేశారు. ఎంపీపీ దొంతా కిరణ్‌గౌడ్, జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ ఎం.బాలగురవయ్య, పార్టీ మండల అధ్యక్షుడు కె.ఓబులరెడ్డి, జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ షాబీర్‌బాషా, సచివాలయాల మండల కన్వీనర్ సయ్యద్ జబీవుల్లా, ఏఎంసీ వైస్ చైర్మన్ కె.జయరావు, ఎంపీడీవో వైవీ నాగేశ్వరప్రసాద్, ఈవోపీఆర్డీ ఈదుల రాజశేఖరరెడ్డి పాల్గొన్నారు.

గిద్దలూరు రూరల్: ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలను గుర్తించాలని ఎంపీపీ కడప లక్ష్మి అన్నారు. మా నమ్మకం నువ్వే జగనన్న, ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కార్యక్రమంలో భాగంగా మండలంలోని తంబళ్లపల్లెలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టారని, వాటిని ప్రజలకు తెలియజేయాలన్నారు. సచివాలయాలు, వలంటీరు వ్యవస్థ, రైతు భరోసా కేంద్రాల ద్వారా ప్రజలు మెరుగైన సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఎంపీడీఓ హేమలత, మండల కన్వీనర్ పూలి రామకృష్ణారెడ్డి, సచివాలయం కన్వీనర్ ఓబుల రావు, గ్రామ సర్పంచి రామాంజనేయులు, వైఎస్సార్ సీపీ నాయకులు శివారెడ్డి పాల్గొన్నారు.

సీఎం వైఎస్ జగన్‌తోనే పేదల అభ్యున్నతి



ప్రజలకు సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న చైర్మన్ కృష్ణ, వైస్ చైర్మన్ ఇస్మాయిల్



త్రిపురాంతకం: సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు



పుల్లల చెరువు: సంక్షేమ పథకాల బుక్‌లెట్ ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు



యర్రగొండపాలెం: ప్రచార కిట్లను పంపిణీ చేస్తున్న నాయకుల

మార్కాపురం టౌన్: రాష్ట్ర ప్రజలకు మరోసారి మంచిచేసేందుకు జగనన్నను మళ్లీ గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ అన్నారు. శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం పట్టణంలోని 15 సచివాలయం పరిధిలోని 26 వార్డులో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు గురించి ప్రజలకు వివరిస్తున్నట్లు తెలిపారు. సచివాలయ పరిధిలో డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా 3,411 మందికి 28.35 కోట్ల రూపాయలను నేరుగా లబ్ధిదారుల ఖాతాలో ప్రభుత్వం జమ చేసిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్లు ఇస్మాయిల్, అంజమ్మ శ్రీనివాసులు, డీఈ సుబానీ, జేసీఎస్ కన్వీనర్ రవిచంద్ర, నాయకులు సుధాకర్, శేషగిరి, హనుమంతరావు, హరి, సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు. వార్డులో వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు.

సీఎం జగన్‌కు మద్దతుగా నిలవాలి

త్రిపురాంతకం: రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అందరం మద్దతు పలకాలని ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని వెల్లంపల్లిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అర్హులైన వారందరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పేదవారి పక్షాన పనిచేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఎస్. పోలిరెడ్డి, సచివాలయ కన్వీనర్ యల్లారెడ్డి, వైఎస్సార్ సీపీ మహిళ నాయకురాలు సరళ పాల్గొన్నారు.

పుల్లలచెరువు: 14 ఏళ్ల పాటు సీఎంగా పనిచేసిన చంద్రబాబు ప్రజలను వంచించారని, గత ఎన్నికల్లో ప్రజలు టీడీపీని చీ కొట్టారని, రానున్న ఎన్నికల్లో బాబుకు, ఆయన పార్టీకి గ్యారెంటీ లేదని, ఇక ఆయన ప్రజలకేమి ష్యూరిటీ ఇస్తారని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ బీవీ సుబ్బారెడ్డి ప్రశ్నించారు. మండలంలోని పెద్ద పీఆర్‌సీ తండాలో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం సర్పంచ్ దేవికాబాయ్ అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా సంక్షేమ బోర్డును, అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఎంపీపీ కందుల వెంకటయ్య, మండల ఉపాధ్యక్షుడు ఎల్.రాములు, మండల సచివాలయ కన్వీనర్ డి.వెంకటేశ్వర్లు, నరజాముల తండా సర్పంచ్ వెంకటేశ్వర నాయక్, సచివాలయ కన్వీనర్ వెంకట్ పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే సీఎం లక్ష్యం

యర్రగొండపాలెం: అన్ని వర్గాల పేదల సంక్షేమమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్ అన్నారు. శుక్రవారం మండలంలోని వెంకటాద్రిపాలెం సచివాలయం పరిధిలో జరిగిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కుల, మత, రాజకీయలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా ప్రభుత్వ పథకాలను అమలు పరుస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగనన్నేనని అన్నారు. ముందుగా సచివాలయం పరిధిలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం డిస్‌ప్లే బోర్డులను నాయకులు ఆవిష్కరించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి ఇంటింటికీ వెళ్లి రాష్ట్రానికి మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం ఎందుకు కావాలన్న అంశంపై ప్రచారం చేశారు. ఎంపీపీ దొంతా కిరణ్‌గౌడ్, సచివాలయాల మండల కన్వీనర్ సయ్యద్ జబీవుల్లా, నాయకులు మేకల వెంకటేశ్వర్లు, గుమ్మా ఆంజనేయులు, వై.వెంకటేశ్వరరెడ్డి, బి.బాలచెన్నయ్య పాల్గొన్నారు.

శనగ పంట పరిశీలన

కొనకనమిట్ల: మండలంలోని పెద్దారికట్ల, చిన్నారికట్ల గ్రామాల్లో సాగుచేసిన శనగ పంటను దర్శి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త టి.వెంకటేశ్వరరెడ్డి, వ్యవసాయాధికారి ప్రసన్న రంగలక్ష్మి పరిశీలించారు. అక్కడక్కడా పచ్చపురుగు, ఎండుతెగులు ఆశించినట్లు గుర్తించి నివారణకు చర్యలు సూచించారు. వీరి వెంట ఆర్బీకే సిబ్బంది ఉన్నారు.

పంట నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలి

బేస్తవారిపేట: తుఫాన్‌తో నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ ఆవుల కోటారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక ఆర్బీకేలో మండల వ్యవసాయ సలహా కమిటీ సమావేశం నిర్వహించారు. నష్టపోయిన ప్రతిరైతుకు న్యాయం చేయాలని కోరారు. రబీ సీజన్‌లో పంటలు సాగు చేసిన రైతులు తప్పనిసరిగా ఈ–క్రాప్ బుకింగ్ చేయించుకోవాలని కోరారు. తహసీల్దార్ డీవీబీ వరకుమార్, వీఆర్వోలు, ఆర్బీకే సిబ్బంది పాల్గొన్నారు.

పంటల్లో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

పొదిలి: నగర పంచాయతీ పరిధిలోని మాదాలవారిపాలెంలో శుక్రవారం పొలం బడి కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయాధికారి షేక్ జైనులాబ్దిన్ పాల్గొని కంది సాగులో యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు వివరించారు. విత్తన శుద్ధి, ఎండు తెగులు నివారణ, అంతర పంటల సాగు, పంట మార్పిడి, లింగార్షక బుట్టల ఏర్పాటు గురించి వివరించారు. కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

బాలిక అదృశ్యంపై ఫిర్యాదు

పెద్దారవీడు: మండలంలో ఏనుగులదిన్నెపాడు గ్రామానికి చెందిన బాలిక గురువారం సాయంత్రం నుంచి కనిపించడం లేదని తల్లిదండ్రులు మంగళవారం స్థానిక పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇంటి నుంచి స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చదువుకునేందుకు వెళ్లిన బాలిక సాయంత్రం వరకు రాకపోవడంతో తల్లిదండ్రులు కనిపించడం లేదని పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. త్వరలో మిస్సింగ్ కేసును ఛేదిస్తామని పోలీసులు పేర్కొన్నారు.

సెమీ క్రిస్మస్ వేడుకల వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ



సెమీ క్రిస్మస్ వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

యర్రగొండపాలెం: రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ఆధ్వర్యంలో యర్రగొండపాలెంలో ఈ నెల 14న జరిగే సెమీ క్రిస్మస్ వేడుకల వాల్‌పోస్టర్లను శుక్రవారం నాయకులు ఆవిష్కరించారు. వేడుకల్లో క్రైస్తవులు, అభిమానులు, నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఒంగోలు మూర్తిరెడ్డి, ఎంపీపీ దొంతా కిరణ్‌గౌడ్, జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్, పార్టీ మండల అధ్యక్షుడు కె.ఓబులరెడ్డి, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ ఎం.బాలగురవయ్య, వైఎస్సార్ సీపీ క్రిస్టియన్ మైనార్టీ జిల్లా అధ్యక్షుడు చేదూరి కన్న, జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ షాబీర్‌బాషా, సచివాలయాల మండల కన్వీనర్ సయ్యద్ జబీవుల్లా, సర్పంచ్ ఆర్.అరుణాబాయి, ఏఎంసీ వైస్ చైర్మన్ కె.జయరావు, పాస్టర్లు ఎస్.సుందరరావు, చాట్ల కోటయ్య, పరిమి వెంకటయ్య పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ

అర్ధవీడు (కంభం): స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో శుక్రవారం మండలంలోని గ్రామ పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపీపీ వెంకటరావు మాట్లాడుతూ పరిపాలన సౌలభ్యం కోసం కార్యదర్శులకు శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. ప్రజలకు మెరుగైన సేవలను అందించేందుకు అధికారులు నాయకులు కలిసి ప్రయత్నించాలన్నారు. జగనన్న ఆడుదాం ఆంధ్రా కిట్లు పంపిణీ చేశారు. గ్రామ పంచాయతీలకు చెత్త బుట్టలు పంపిణీ చేశారు. జెడ్పీటీసీ చెన్ను విజయ, ఎంపీడీఓ మస్తాన్‌వలి, కో ఆప్షన్ సభ్యులు జిలానీ పాల్గొన్నారు.

దంపతుల సామూహిక పూజలు

గిద్దలూరు రూరల్: కార్తీక మాసం సందర్భంగా పట్టణంలోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయం గర్భగుడి తలుపులకు వెండి ఇచ్చిన దాతలకు దంపతుల వారీగా శుక్రవారం వాసవి కల్యాణ మండపం ఆవరణలో సామూహికంగా ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా 100 మంది దంపతులు పాల్గొని శివుడికి అభిషేకాలు నిర్వహించారు. అర్చకులు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు.

పంట పొలాల్లో నీటిని తొలగించాలి

కురిచేడు: మిచాంగ్ తుఫాన్ కారణంగా పంటకు వచ్చి పడిపోయిన వరిపంట పొలంలో నీల్వ ఉన్న నీటిని బయటకువెళ్లగొట్టాలని కేవీకే శాస్త్రవేత్తలు రైతులకు సూచించారు. మండలంలోనిఆవులమంద, కల్లూరు గ్రామాల పరిధిలోని పడిపోయిన వరిపొలాలను శుక్రవారందర్శి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ టి.వెంకటేశ్వరరెడ్డి, డాక్టర్ శివ, కె. బాలాజీనాయక్, వ్యవసాయాధికారి మధుబాబులు సందర్శించారు. పడిపోయినవరిపంట పొలంలో 5% ద్రావణాన్ని పిచికారీ చేసుకోవటం ద్వారా పంట నష్టం జరగకుండా కాపాడుకోవచ్చని సూచించారు.

ప్రజలకు మెరుగైన సేవలు

తాళ్లూరు (ముండ్లమూరు): గ్రామాల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఎంపీడీఓ కె.యుగకీర్తి తెలిపారు. మండలంలోని తాళ్లూరు–2, తురకపాలెం సచివాలయాల్లో శుక్రవారం వికసిత్ భారత్ సంకల్పయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిబిరాల ద్వారా సేవలను అందించేందుకు అవసరమైన చర్యలపై అవగాహన కల్పించారు. ఆరోగ్య సిబ్బంది వైద్య పరీక్షలు చేశారు. వ్యవసాయ, పశువైద్యశాఖ ఆధ్వర్యంలో పశుపోషకులకు అవసరమైన మిశ్రమ దాణా అందజేశారు.

పంట నష్టం అంచనా వేయాలి

ముండ్లమూరు: తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న పంటల వివరాలను సేకరించాలని ఏడీఏ బాలాజీనాయక్ అన్నారు. మండల కేంద్రం ముండ్లమూరులో శుక్రవారం దెబ్బతిన్న వరి పైరును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సలహాలు, సూచనలు చేశారు. గ్రామాల్లో పర్యటించి నిష్పక్షపాతంగా నష్టం అంచనా వేయాలన్నారు. నివేదికలను తయారు చేసి పంపాలన్నారు. అనంతరం వ్యవసాయ కార్యాలయంలో సిబ్బందితో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఏఓ ఫరూక్, సిబ్బంది, రైతులు ఉన్నారు.

అయోధ్య అక్షింతలు పంపిణీ

గిద్దలూరు రూరల్: సమరసత ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని పట్టాభిరామస్వామి ఆలయంలో అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలు భక్తులకు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

పచ్చ బ్రోకర్లను తరిమికొట్టే రోజులు దగ్గరలోనే

- స్థాయి మరచి సీఎం, మంత్రిని విమర్శిస్తే తగిన బుద్ధి చెబుతాం
- వైఎస్సార్ సీపీ నాయకుల హెచ్చరిక



సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు

యర్రగొండపాలెం: రాష్ట్ర ప్రజలు పచ్చ బ్రోకర్లను మరోసారి తరిమికొట్టే రోజులు దగ్గరపడుతున్నాయని, తమ స్థాయి ఏమిటో మరచి సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని, మంత్రి ఆదిమూలపు సురేష్‌ను విమర్శిస్తే తగిన బుద్ధి చెప్పాల్సి వస్తుందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఒంగోలు మూర్తిరెడ్డి, ఎంపీపీ దొంతా కిరణ్‌గౌడ్, జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్ హెచ్చరించారు. శుక్రవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గురువారం యర్రగొండపాలెంలో టీడీపీ కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా వచ్చిన ఆ పార్టీ నాయకులు సీఎం, మంత్రిపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించారు. 2014లో అధికారంలోకి వచ్చిన టీడీపీ ప్రభుత్వం జన్మభూమి కమిటీల పేరుతో బ్రోకర్లను నియమించుకొని ప్రజలను దోచుకున్నారని, అటువంటి పార్టీని, నాయకులను 2014లో జరిగిన ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు తరిమికొట్టారని మండిపడ్డారు. 14 ఏళ్లు సీఎం పదవిలో కొనసాగిన చంద్రబాబునాయుడు రాష్ట్ర ప్రజలకు ఒరగబెట్టింది ఏమీలేదని, ఆయన కాలంలో వెలిగొండ ప్రాజెక్టు టన్నెల్ పనులు ఒక ఇంచి కూడా ముందుకు సాగలేదన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వెలిగొండ ప్రాజెక్టుపై ప్రత్యేక దృష్టి పెట్టి నిధులు కేటాయించడం వల్లే ఆ ప్రాజెక్టు పనులు చివరిదశకు వచ్చాయన్న విషయాన్ని గుర్తించాలన్నారు. త్వరలో ప్రాజెక్టు నుంచి కృష్ణమ్మ పశ్చిమ ప్రకాశంలో పారుతుందని, ఆ ఉధృతికి పచ్చనేతలు కొట్టుకుపోతారని హెచ్చరించారు. పశ్చిమ ప్రకాశంలో అభివృద్ధి జరగలేదని, టీడీపీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దామచర్ల ఆంజనేయులు అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రజలకు అవసరమయ్యే గ్రామ, వార్డు సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైఎస్సార్ క్లినిక్‌లు, గ్రామ గ్రామాన సీసీ రోడ్లు ఆయనకు కనిపించలేదా అని ప్రశ్నించారు. పూర్తిగా వెనకబడిన పశ్చిమ ప్రాంతంపై సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, పురపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ ప్రత్యేక శ్రద్ధ వహించడం వల్లే మార్కాపురంలో మెడికల్ కళాశాల మంజూరైందని, ఆ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, గిరిజన ప్రాంతమైన యర్రగొండపాలెం నియోజకవర్గంలోని పెద్దదోర్నాలలో రూ.50 కోట్లతో సూపర్ మల్టీస్పెషాలిటీ ఆస్పత్రికి పునాదులు పడ్డాయని, యర్రగొండపాలెంలో 100 పడకల వైద్యశాల పనులు, ఏఎంసీ కార్యాలయం, రైతు బజార్, టీటీడీ కళ్యాణ మండపం పనులు పూర్తయ్యాయని వైఎస్సార్ సీపీ నాయకులు గుర్తు చేశారు. 2014లో జరిగిన ఎన్నికల్లో నోటాకు వచ్చిన ఓట్లు కూడా జనసేన అభ్యర్థికి రాలేదని, అటువంటి వారు కూడా ప్రభుత్వాన్ని విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. సమావేశంలో జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ షాబీర్‌బాషా, సచివాలయాల మండల కన్వీనర్ సయ్యద్ జబీవుల్లా, నాయకులు వై.వెంకటేశ్వరరెడ్డి, బి.బాలచెన్నయ్య పాల్గొన్నారు.

చీడపీడలపై అప్రమత్తంగా ఉండాలి

దర్శి: తుఫాను తర్వాత వివిధ పంటల్లో చీడ పీడలపై రైతులు అప్రమత్తంగా ఉండాలని కేవీకే ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్‌వీవీఎస్ దుర్గాప్రసాద్ సూచించారు. నేలల్లో అధిక తేమ నిల్వతో వివిధ రకాల పురుగులు, తెగుళ్ల పోషక లోపాలు గమనించాలని సూచించారు. మినుము పంటలో ఇనుము ధాతు లోపానికి 5 గ్రాములు ఫెర్రస్ సల్ఫేట్, గ్రాము నిమ్మ ఉప్పును లేదా చిలేటెడ్ ఐరన్ 0.5–1గ్రాము లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలని తెలిపారు. శనగ, కంది, మిరప పంటల్లో పోషక లోపాలతో పంట ఎదుగుదల తగ్గుతందని చెప్పారు. నివారణకు పొటాషియం నైట్రేట్ (13–0–45)5 గ్రాములు లేదా యూరియా 20 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు. వరిలో ఎండు ఆకు తెగులుకు పొలంలో నీరు నిల్వ లేకుండా చేసుకోవడం, నత్రజని ఎరువులను తాత్కాలికంగా ఆపాలని చెప్పారు. సుడి దోమకు ఎసిఫెట్ 1–1.25 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. పొడ తెగులుకు 2 మిల్లీ లీటర్లు హెక్సా కోనజోల్ లేదా 1మి.లీ ప్రోపికోనజోల్ లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. ఆకుముడత పురుగుకు క్లోరంత్రనిలిప్రోల్ 0.3మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. కాయ కుళ్లుకు లీటరు నీటిలో ప్రోపికోనజోల్ 1మి.లీ లేదా 2.5 గ్రాములు కాపర్ హైడ్రాక్సైడ్ కలిపి పిచికారీ చేయాలి. శనగలో మొదలు కుళ్లుకు, వేరు కుళ్లుకు లీటరు నీటికి గ్రాము కార్బండిజమ్, 3 గ్రాములు మాంకోజబ్ కలిపి పిచికారీ చేయాలి. తుప్పు తెగులుకు 2 మిజలీ హెక్సాకోనజోల్ లేదా 1మి.లీ ప్రోపికోనజోల్ టీలరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. బూడిద తెగులుకు లీటరు నీటికి కార్బెండిజమ్ 1 గ్రాము లేదా 1మి.లీ కేరతీన్ లేదా హెక్సాకోనజోల్ 2మి.లీ లేదా ప్రోపికోనజోల్ 1మి.లీ తో పిచికారీ చేయాలి. ఆకు మచ్చతెగులుకు లీటరు నీటికి 2.5 మి.లీ హెక్సాకోనజోల్ లేదా 1 మి.లీ ప్రోపికోనజోల్‌ను పిచికారీ చేయాలి. పొగాకులో ఆకుమచ్చ తెగులుకు లీటరు నీటికి 2 మి.లీ హెక్సాకోనజోల్ లేదా 1మి.లీప్రోపికోనజోల్‌ను పిచికారీ చేయాలి. ల్లకాడ తెగులుకు లీటరు నీటికి 1 .లీ అజోక్సిస్ట్రోబిన్, ఫెనోకోనజోల్‌ను పిచికారీ చేయాలని సూచించారు. లాలు ఆరిన తర్వాద్యం చేస్తే మొక్క వేరు వ్యవస్థ ప్రసరణ జరిగి మొక్కకు కావాల్సిన పోషకాలు పెరుగుదలకు తోడ్పుతాయి. పూవరాలకు దర్శి కృషి విజ్ఞాన కేంద్రంలో సంప్రదించాలని సూచించారు.

100 రోజులు దాటిన కుటుంబాలను గుర్తించాలి



మాట్లాడుతున్న ఎంపీడీఓ వసంతరావు నాయక్

దొనకొండ: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో గ్రామాల్లో 100 రోజుల పని దాటిన కుటుంబాలను గుర్తించి వారి పిల్లలకు ఉచిత వృత్తి నైపుణ్య శిక్షణ కార్యక్రమం కల్పించాలని ఎంపీడీఓ వి.వసంతరావునాయక్ తెలిపారు. స్థానిక వైఎస్ఆర్ కాంతి పథం కార్యాలయంలో ఉపాధి సిబ్బందికి శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఉపాధి సిబ్బంది గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి డేటా సేకరించి 100 రోజులు దాటిన కుటుంబాలను గుర్తించాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా శిక్షణ కార్యక్రమం నిర్వహించాలన్నారు. శిక్షణలో నైపుణ్యం పొందిన యువతీ యువకులు వారి కాళ్లపై వారు నిలబడి జీవనోపాధి పొందవచ్చని ఎంపీడీఓ తెలిపారు. ఏపీఓ టి.దేవయ్య, ఏపీఎం జి.వెంకటేశ్వర్లు, టీఏలు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన



మాట్లాడుతున్న సర్పంచ్ పిడతల సునీత

కంభం: మండలంలోని లింగాపురం, నర్సిరెడ్డి గ్రామాల్లో శుక్రవారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహించారు. మహాత్మా గాంధీ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎంపీడీఓ ప్రసాద్‌బాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న 17 రకాల సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. వీబీఎస్‌వై కార్యక్రమం కింద లబ్ధిపొందిన వారితో మేరీ కహానీ మేరీ జుబానీలో భాగంగా వారి విజయగాథలు చెప్పారు. సాయిల్ హెల్త్‌కార్డులు, పీఎం కిసాన్, డ్రోన్ వినియోగంపై ప్రజలకు వ్యవసాయాధికారులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. సర్పంచ్‌లు నరాళ నాగార్జునరెడ్డి, పిడతల సునీత, డాక్టర్ అక్తర్ రసూల్, ఏఓ డి.స్వరూప, ఎంపీటీసీ లక్ష్మీనారాయణ, ఎంఈఓ మాల్యాద్రి పాల్గొన్నారు.

నిత్యావసరాల పంపిణీ

యర్రగొండపాలెం: రెడ్డి సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక సన్‌జో దివ్యాంగుల సేవాలయంలో నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. శనివారం రెడ్డి సంక్షేమ సేవాసంఘం ఆధ్వర్యంలో వన భోజనాలు ఏర్పాటు చేస్తున్న సందర్భంగా ముందుగా సన్‌జో సేవాలయానికి దుప్పట్లు, బియ్యం, కందిపప్పు అందజేశారు. ఒంగోలు మూర్తిరెడ్డి, చిట్యాల వెంగళరెడ్డి, ఎన్.వెంకటరెడ్డి, శెనగ నారాయణరెడ్డి, యర్ర లక్ష్మీరెడ్డి, కె.నారాయణరెడ్డి, కె.ఓబులరెడ్డి, ఆవుల రమణారెడ్డి, బిజ్జం రమణారెడ్డి పాల్గొన్నారు.

1136 రోజులుగా పేదలకు అన్నదానం

పొదిలి: లాల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత 1136 రోజులుగా చిన్నబస్టాండ్ సెంటర్‌లోని మసీదు వద్ద పేదలకు నిత్య అన్నదానం నిర్వహిస్తున్నారు. ఈ మేరకు శుక్రవారం అన్నదాన కార్యక్రమాన్ని తహసీల్దార్ అశోక్‌కుమార్‌రెడ్డి, ఎస్సై వెంకట సైదులు ప్రారంభించారు. దాతలను ఈ సందర్భంగా వారు అభినందించారు. లాల్ ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.